ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 16.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను, సృజనాత్మకతను దేశ నిర్మాణానికి ఉపయోగించాలని ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.

2. రాజస్థాన్‌లోని 17 జిల్లాలలో 6,262 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు హోం మంత్రి అమిత్ షా ఇ-ప్రారంభోత్సవాలు చేస్తారు.

3. 12వ బ్రిక్స్ వాతావరణ మంత్రుల సమావేశం మన దేశం అధ్యక్షతన ఎల్లుండి నుంచి న్యూఢిల్లీలో జరుగుతుంది.

4. దేశంలో వివిధ ప్రాంతాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని తావరణ శాఖ హెచ్చరించింది.

-----------------------------------------------------------------------------------------------

**EVE. VP-TAMIL NADU**

గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థులు తమ జ్ఞానాన్ని, నైపుణ్యాలను, సృజనాత్మకతను దేశ నిర్మాణానికి ఉపయోగించాలని ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు. చెన్నై సమీపంలోని కట్టన్ కులత్తూర్ వద్దగల SRM ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ 22వ స్నాతకోత్సవంలో ప్రసంగిస్తూ, 2047 నాటికి 'వికసిత భారత్' సాధించే దిశగా.. యువత కీలక పాత్ర పోషించాల్సి ఉందని పేర్కొన్నారు. కోవిడ్-19 మహమ్మారి సమయంలో భారతదేశం స్పందించిన తీరును గుర్తుచేస్తూ, ప్రపంచ సంక్షేమం, మానవత్వం పట్ల ఉన్న అంకితభావాన్ని చాటుతూ 100 కంటే ఎక్కువ దేశాలకు భారత్- టీకాలను సరఫరా చేసిందని రాధాకృష్ణన్ చెప్పారు. 2014 నుండి దేశంలో ఉన్నత విద్య విస్తరించిన తీరును, ఉన్నత విద్యలో మహిళల

భాగస్వామ్యం పెరుగుతుండటాన్ని ఆయన గుర్తుచేశారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI), క్వాంటమ్ టెక్నాలజీస్, సెమీకండక్టర్లు, రోబోటిక్స్, బయోటెక్నాలజీ వంటి కొత్తగా ఉద్భవిస్తున్న రంగాల ప్రాముఖ్యతను గురించి కూడా ఆయన చెప్పారు. విద్యార్థులు మాదకద్రవ్యాలు, వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ, స్పష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలని రాధాకృష్ణన్ పిలుపునిచ్చారు.

## AMIT SHAH-RAJASTHAN VISIT

కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఈరోజు రాజస్థాన్‌లోని ఆల్వార్ సరస్ డైరీ కాంప్లెక్స్ లో నూతన డైరీ ప్లాంట్‌కు శంకుస్థాపన చేస్తారు. వివిధ క్షీర సహకార సంఘాలకు చెందిన డైరీ ప్రాసెసింగ్ ప్లాంట్లు, పశువుల మేత ప్లాంట్లను ఆయన వర్చువల్ విధానంలో ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్‌లోని 17 జిల్లాలలో 6,262 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు, ఇ-ప్రారంభోత్సవాలు చేస్తారు. అలాగే, 'రోజ్‌గార్ ఉత్సవ్' కింద కొత్తగా ఎంపికైన 10వేల 500 మందికి పైగా సిబ్బందికి నియామక పత్రాలను పంపిణీ చేస్తారు, కొత్త సెంట్రల్ కోఆపరేటివ్ బ్యాంకుల ఏర్పాటును ప్రకటిస్తారు. అలాగే వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఖాతాల్లోకి ప్రత్యక్ష ప్రయోజన బదిలీ (DBT) ద్వారా నిధులను నేరుగా జమ చేయనున్నారు. ఈ లబ్ధిదారులలో 'ప్రధాన్ మంత్రి ఫసల్ భీమా యోజన' , 'ప్రధాన్ మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన' కింద కవర్ అయిన రైతులు కూడా ఉంటారని మంత్రిత్వ శాఖ తెలిపింది.

## KERALAM ONAM FESTIVAL:

కేరళ రాష్ట్రంలో అతిపెద్ద వార్షిక పండుగ అయిన తిరువోణం ఆగస్టు **26**న జరుపుకోనున్న నేపథ్యంలో, రాష్ట్రం ఉత్సాహపూరితమైన పండుగ వాతావరణంలో మునిగిపోయింది. నేడు అథమ్‌తో ఓనం వేడుకలు ప్రారంభమయ్యాయి. ఓనం కేవలం ఒక్క రోజు పండుగ కాదు. రాష్ట్రవ్యాప్తంగా ఈ ఉదయం నుండి అధికారిక వేడుకలు అథమ్ రోజుతో ప్రారంభమయ్యాయి. అథమ్ ముఖ్యమైన ప్రత్యేకతలలో 'అథ పూక్కలం' ఒకటి. ఇది ప్రతి ఇంట్లో రంగురంగుల పూలతో తయారు చేసే తిరువాణి కార్పెట్. తిరువోణం వరకు ప్రతిరోజూ దీనికి కొత్త పూల

రంగులను అద్దుతారు. మరొక ప్రధాన ఆకర్షణ మధ్య కేరళలోని త్రిపునితురలో జరిగే ఘనమైన 'అథచమయం' ఊరేగింపు నిర్వహిస్తారు.

**INDIA - BRICS MEETING:**

12వ బ్రిక్స్ వాతావరణ మంత్రుల సమావేశం భారత్ అధ్యక్షతన మంగళవారం రోజున న్యూఢిల్లీలో ప్రారంభమవుతుంది. ఈ సమావేశానికి సంబంధించిన వాతావరణ మార్పు, స్థిరమైన అభివృద్ధి గురించి చర్చించడానికి వాతావరణ కార్యాచరణ సమితి, కాంటాక్ట్ గ్రూప్ రేపు సమావేశమవుతారు. భారత అధ్యక్షతన జరిగే బ్రిక్స్ 2026 సమావేశం స్థితిస్థాపకత, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరతల ఇతివృత్తంతో ఈ సమావేశం నిర్వహిస్తారు. కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ ఆధ్వర్యంలో ఈ సమావేశం జరుగుతుంది. ఈ సమావేశంలో పర్యావరణ రక్షణ, సహకారాల గురించి చర్చలు జరుగుతాయని కేంద్ర మంత్రి తెలిపారు. బ్రిక్స్ సుస్థిరతమైన జీవన విధానం, విపత్తుల నుండి రక్షణ, ఆర్థికాభివృద్ధి, దత్తత వంటి నాలుగు అంశాలపై ఈ బ్రిక్స్ సమావేంలో చర్చిస్తారని కేంద్ర మంత్రి తెలిపారు.

**MD-WEATHER:**

అరుణాచల్ ప్రదేశ్, పశ్చిమ బెంగాల్, ఒడిస్సా, ఉత్తర ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈశాన్య రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లోనూ, చత్తీస్ గడ్, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లధాఖ్, గిల్గిట్, బాల్టిస్తాస్, జార్ఖండ్, కొంకణ్, గోవా, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ తెలిపింది. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా అక్కడక్కడా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

## ARMY CHIEF-NEPAL

భారత సైనిక దళాల చీఫ్ జనరల్ ధీరజ్ సేథ్ మూడు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం నేపాల్ వెళ్లారు. భారత్-నేపాల్ దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ రక్షణ సహకారాన్ని, సైనిక సంబంధాలను మరింత బలపరచడమే ఈ పర్యటన యొక్క ప్రధాన్ ఉద్దేశం. తన పర్యటనలో భాగంగా ఆయన తుండిఖెల్‌లోని ఆర్మీ పెవిలియన్ వద్ద నివాళులర్పించి, నేపాలీ ఆర్మీ హెడ్‌క్వార్టర్స్‌లో గౌరవ వందనం స్వీకరిస్తారు. అనంతరం నేపాలీ ఆర్మీ చీఫ్‌తో పాటు మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్‌తో పరస్పర ప్రయోజనాలు, భద్రతా అంశాలపై కీలక చర్చలు జరుపుతారు. ఈ పర్యటనలో అత్యంత ప్రధాన ఘట్టంగా రాష్ట్రపతి భవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో నేపాల్ అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడేల్ చేతుల మీదుగా ఆయన "నేపాలీ ఆర్మీ గౌరవ జనరల్" హోదాను అందుకోనున్నారు.

## PM - WOMEN RESERVATION:

ప్రధానమంత్రి నరేంద్రమోదీ, పార్లమెంటు రాష్ట్ర శాసనసభలలో మహిళా రిజర్వేషన్ల అమలును రాజకీయ వివాదంగా మార్చకుండా అన్ని పార్టీలు సమర్థించాలని కోరారు. ఎర్రకోట ప్రాకారాల నుండి జాతినిద్దేశించి చేసిన స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో, మహిళలను గౌరవించడానికి ముందుకు రావాలని దేశంలోని మహిళలు లోక్‌సభలోనూ, శాసనసభలలోనూ వీలైనంత త్వరగా **33** శాతం ప్రాతినిధ్యం పొందేలా చూడాలని ఆయన కోరారు. భారతదేశ విధానాలను రూపొందించడంలో మహిళలకు దోహదపడే అవకాశం లభించాలని ఆయన పేర్కొన్నారు.

## TEST CRICKET-IND VS SL-STUMPS

పురుషుల క్రికెట్‌లో, శ్రీలంకలోని గాలే ఇంటర్నేషనల్ స్టేడియంలో అతిథ్య శ్రీలంకతో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్ రెండవ రోజు ఆట ముగిసే సమయానికి భారత్ తమ మొదటి ఇన్నింగ్స్‌లో **9** వికెట్ల నష్టానికి **460** పరుగులు చేసింది. నేటి సాయంత్రం ఆట ముగిసే సమయానికి ప్రసిధ్ కృష్ణ మరియు కుల్దీప్ యాదవ్ క్రీజులో ఉన్నారు. దేవదత్ పడిక్కల్ **167**

పరుగులు చేసి తన తొలి టెస్టు సెంచరీని నమోదు చేశారు. కేఎల్ రాహుల్ 82 పరుగులు చేయగా, ధ్రువ్ జురెల్ 51 పరుగుల సహకారం అందించారు. శ్రీలంక బౌలర్లలో ప్రభాత్ జయసూర్య నాలుగు వికెట్లు తీయగా, కేశర నువంత మూడు వికెట్లు పడగొట్టారు.